తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
10 జూలై 2026
పేజీలు : 8

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో నమూనా ఎన్నికలు

### పారమిత పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు



**కరీంనగర్ అర్బన్, జూలై 9 (జనంసాక్షి)** స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి మంత్రి మండలిని ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి, సాంస్కృతిక రంగానికి లీడర్లను, డిప్యూటి లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా, ప్రిసైడింగ్ అధికారిగా పలు విధులను విద్యార్థులు నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమాజంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యత ను, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు లో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్రపాత్రో, భవాని, నిఖిల, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### రైతులకు యాప్ లేకపోయినా నో ప్రాబ్లమ్

## రూ.10తో యూరియా బుక్ చేసుకోండిలా




**ముస్తాబాద్ జులై 09 (జనంసాక్షి):** రైతులకు మరింత ఊరటనిస్తూ వ్యవసాయ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం తెలియక లేదా సాంకేతిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ అధికారిక 'ఫర్టిలైజర్ యాప్' ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతుల కోసం మీసేవ కేంద్రాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెచ్చింది.కేవలం రూ. 10 నామినల్ రుసుము చెల్లించి రైతులు తమకు కావలసిన యూరియాను మీసేవ సెంటర్ల ద్వారా సులభంగా బుక్ చేసుకోవచ్చు.ఈ ప్రక్రియ కోసం రైతులు తమ పట్టాదార్ పాస్‌బుక్ నంబర్, ప్రస్తుత సాగు విస్తీర్ణం మరియు పండిస్తున్న పంట వివరాలను మీసేవ కేంద్రంలో అందించాల్సి ఉంటుంది. ఈ వివరాలన్నింటినీ సిస్టమ్‌లో నమోదు చేసిన తర్వాత, రైతు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక వన్-టైమ్ పాస్‌వర్డ్ ఓటిపి వస్తుంది. ఆ ఓటిపి ని వెరిఫై చేసిన వెంటనే బుకింగ్ ప్రక్రియ పూర్తయి, ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడీ జారీ అవుతుంది.అయితే, రైతులు గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏంటంటే. ఈ బుకింగ్ ఐడీకి పరిమిత కాల పరిమితి ఉంటుంది. యూరియా బుక్ చేసిన తేదీని మినహాయించి, ఆ తర్వాత కేవలం 48 గంటల పాటు (రెండు రోజులు) మాత్రమే ఈ ఐడీ చెల్లుబాటులో ఉంటుంది. అందువల్ల రైతులు నిర్దేశిత గడువు ముగిసేలోపే తమకు కేటాయించిన డీలర్ లేదా సొసైటీ వద్దకు వెళ్లి, ఆ బుకింగ్ ఐడీని చూపించి తమ యూరియా స్టాక్‌ను సేకరించుకోవాల్సి ఉంటుంది. గడువు దాటితే బుకింగ్ రద్దవుతుంది కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సకాలంలో ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు

**కరీంనగర్ బ్యూరో, జూలై 9 (జనంసాక్షి) :** గురువారం రోజు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి నరేడ్ల ప్రశాంత్ రెడ్డిని టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నరేడ్ల ప్రశాంత్ రెడ్డి ఉద్యోగుల సమస్యల పై సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం టీఎన్జీవోల సంఘం నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, టీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, టీఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, జిల్లా కార్యదర్శి శంకర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పట్టణ అధ్యక్షులు మర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట నమోదులో ప్రథమ స్థానంలో నిలవాలి కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జులై 9 (జనంసాక్షి)** బడిబాట నమోదులో కామారెడ్డి జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ గారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మన కామారెడ్డి జిల్లా నాలుగవ స్థానంలో నిలిచింది. గత సంవత్సరం కంటే అదనంగా 10 శాతం విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని అధిగమించిన మాచారెడ్డి మండల విద్యాధికారి సురభి దేవేందర్ రావు, తాడ్వాయి మండల విద్యాధికారి రామస్వామి, కల్వరాల కాంప్లెక్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఎర్రాపహాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంగారెడ్డి గారిని కలెక్టర్ సన్మానించారు. బడిబాటలో విద్యార్థులను నమోదు పెంపు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతిష్టాత్మకంగా స్వీకరించి తమకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలని గౌరవ కలెక్టర్ సార్ కోరడం జరిగింది.కామారెడ్డి జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శ్రీ గిరి జిల్లా విద్యాధికారి మల్లిఖార్జున్, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగవేందర్, వేణు గోపాల్ పాల్గొనడం జరిగింది.

## కవిత చేసిన ఆరోపణలపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎంపీ అర్వింద్ ధర్మపురి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 09 జనంసాక్షి :** స్వయంగా కెసిఆర్ కుటుంబ సభ్యురాలు, ఇంటి మనిషి కవిత బి ఆర్ ఎస్ పార్టీ ,కేటీఆర్ ,హరీష్ రావుల మీద చేసిన అవినీతి,క్విడ్ ప్రో కో ఆరోపణల మీద సిబిఐ చేత వెంటనే విచారణ జరిపించాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ నిధులు, క్విడ్ ప్రో కో లావాదేవీలు, ప్రదీప్ కన్స్ట్రక్షన్స్‌తో జరిగినట్లు ఆరోపించిన ఒప్పందాలు, ఫీనిక్స్ సంస్థకు రాజకీయ అండ, గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్రా కాంట్రాక్టర్లకు భూముల కేటాయింపులపై కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.ఈ ఆరోపణలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించినవని, వీటిపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్వతంత్ర సీబీఐ దర్యాప్తు జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి మీద దర్యాప్తును సిబిఐ కి అప్పగించడంలో జరిగిన జాప్యం,ఈ-కార్ రేసులో అవినీతికి పాల్పడ్డట్టు ఆధారాలున్నా విచారణ చేపట్టకుండా కేటీఆర్ ని రక్షించడం ,ఫోన్ టాపింగ్ కుంభకోణం బాధ్యులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోపోవడంవల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని ప్రజలు ఇప్పటికే శంకిస్తున్నారని,కాంగ్రెస్- బీఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని ప్రజలు భావిస్తున్నారని అర్వింద్ పేర్కొన్నారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలంటే ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని, పూర్తి పారదర్శకతతో నిజానిజాలను వెలుగులోకి తీసుకువచ్చి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.



## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జులై9 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు. ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేసి, నిరంతర పర్యవేక్షణ కొనసాగించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గోదాం పరిసర ప్రాంతాల భద్రత, రికార్డుల నిర్వహణ, సీలింగ్ ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు.

### పదేండ్లు అధికారంలో ఉండి బ్రిడ్జిలు నిర్మించుకొని

# చేతకాని దద్దమ్మలు బిఆర్ఎస్ నాయకులు

◆ ఒక్క రేషన్ కార్డు,డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా ప్రజలు మోసం చేసిన బీఆర్ఎస్.. ◆ 5కోట్లతో రేకొండలో అభివృద్ధి పనులు.. ◆ మంత్రి పొన్నం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకుల అర్థరహిత ఆరోపణలు.. ◆ పార్టీ ఉనుకుని చాటుకునేందుకే బ్రిడ్జి నిర్మాణం పేరుతో రాజకీయాలు.. ◆ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఫైర్..



**చిగురుమామిడి జులై 09(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో 10ఏళ్లు అధికారంలో ఉండి బ్రిడ్జిలు నిర్మించుకొని చేతకాని దద్దమ్మలు బిఆర్ఎస్ నాయకులు,అభివృద్ధె ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పై అర్థరహిత విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.బ్రిడ్జి నిర్మాణంపై బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ఆధ్వర్యంలో గురువారం రేకొండ గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హాజరై మాట్లాడారు.రేకొండ బ్రిడ్జి అంశంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీకి ప్రజల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదని,పదేళ్లపాటు అధికారంలో ఉండి రేకొండ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేసిన నాయకులు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చి డ్రామాలు ఆడటం హాస్యాస్పదమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుంటే,బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రేకొండ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి నిబద్ధత ఉందని,బ్రిడ్జి నిర్మాణంతోపాటు ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందని చెప్పారు.హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్దె ధ్యేయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం శ్రమిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఆధారాలు లేని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.కేవలం రాజకీయ లబ్ధి కోసం మంత్రి ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధార ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని,ప్రతి అబద్ధానికి ప్రజల ముందే వాస్తవాలతో సమాధానం ఇస్తామన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్లు అధికారంలో ఉండి మోసం చేసింది అన్నారు.వరుస ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పిన బుద్ధి మారకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షులు గాదెపాక సునీల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, బదుకోలు దేవేందర్ రెడ్డి, సాంబారి బాబు,సర్పంచులు మార్క రాజ్ కుమార్,కొంకట మౌనిక,అలువల శంకర్,గుళ్ల రజిత రాజు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి,గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పూదరి వేణు,ఎలగందుల లక్ష్మణ్,దోమ శ్రీనివాస్ రెడ్డి,జున్నూరు ఐలయ్య,గడ్డం అనిల్,దొడ్ల రమణారెడ్డి,పరుపాటి జయపాల్ రెడ్డి, వర్ణ కొండాల్ రెడ్డి, పరుపాటి వెంకటరెడ్డి, కొలిపాక వేణు,మామిడి చంద్రయ్య, కొలిపాక కుమారస్వామి,జినుకల అజయ్,రాగుల సంపత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### రాయికల్ తహసిల్దార్ కార్యాలయం

## ఎదుట క్షుద్ర పూజలు కలకలం రేపాయి

**జనంసాక్షి రాయికల్ :**
ప్రస్తుతం ఆధునిక సమాజంలో కూడా కొందరు క్షుద్ర పూజలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. సినిమాలు సీరియల్స్ లో వచ్చే సంఘటనలో చూస్తాము కానీ మూఢనమ్మకాలు ప్రోత్సహించడం వంటి ఘటనలు కొన్నిసార్లు కలకలం రేపుతున్నాయి. ఉదాహరణకు జగిత్యాల జిల్లాలోని రాయికల్







మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. నిత్యం వందలాదిమంది వచ్చే తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు వచ్చిపోయే ప్రదేశాలలో ఇటువంటి క్షుద్ర పూజలు జరగడం వల్ల మండల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. కానీ ఒక పిల్లర్ దగ్గర గుంత గొర్రెను బలి ఇచ్చినట్లు ఆనవాళ్లు కనిపించడంతో మండలంలో కలకలం రేపింది. మూఢనమ్మకాలు నేటి సాంకేతిక యుగంలోనూ ఇలాంటి మూఢనమ్మకాలు కొనసాగుతుండటంపై విమర్శలు వ్యక్తవుతున్నాయి.

### ఎడపల్లి మండలంలో చురుకుగా కొనసాగుతున్న ఎస్ఐఆర్

### కాంగ్రెస్ నాయకుల ఇన్చార్జిలతో ముందంజ

**ఎడపల్లి, జూలై 9 ( జనంసాక్షి ) :**
ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఎస్ఐఆర్ విషయంలో ఏర్పాటు చేసిన ఇన్చార్జిలతో ఎడపల్లి మండలంలో ఎస్ఐఆర్ చురుకుగా కొనసాగుతుంది. ఇప్పటికే ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి ఆధ్వర్యంలో బిఎల్ఓ లు, గ్రామాలలోని యువకులు చురుకుగా ఎస్ఐఆర్ ను కొనసాగిస్తున్నప్పటికీ ఇంకా కొన్ని గ్రామాలలో ఫారాల నింపే ప్రక్రియ మందకుడిగా కొనసాగుతుంది. అయితే అర్హులైన ప్రతి ఒక్క ఓటరు తన ఓటు హక్కును సాధించేందుకు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి బోధ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కాంగ్రెస్ నాయకులను ఇన్చార్జిలుగా నియమిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను వంద పూర్తి చేసేందుకు కృషి చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందులో భాగంగా ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మండలలోని అన్ని గ్రామాలకు ఇన్చార్జిలుగా నియమించబడ్డ నాయకులు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పకడ్బందీగా నింపి వారికి ఓటు హక్కు కల్పించే విధంగా కృషి చేస్తున్నారు. ఈ మేరకు ఎడపల్లి మండలం నెహ్రూనగర్ మాజీ సర్పంచ్ అమానుల్లా షరీఫ్, జాన్కంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేపూరు కిషోర్ తమకు కేటాయించిన తానాకలాన్, కుర్నాపల్లి గ్రామాలలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరి ఫారాలను నింపుతూ ప్రజలను చైతన్యవంతులు చేశారు. గ్రామంలో వంద శాతం ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాలు ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందని వారు వివరించారు. వారి వెంట మాజీ సర్పంచ్ ఎర్ర అబ్బాయి, కాంగ్రెస్ నాయకులు మనోజ్, అరవింద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**◆ రామగుండాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి.. ◆ రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక డిమాండ్..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజల పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోదావరిఖని పట్టణ కేంద్రంలోనే అర్బన్ తహసీల్దార్ (ఎంఆర్వో) కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రామగుండాన్ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ప్రతినిధులు మద్దెల దినేష్, డాక్టర్ దుర్గం నగేష్, అయిత శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం గోదావరిఖని చౌరస్తాలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజల పరిపాలనా సౌలభ్యం కోసం నూతన జిల్లాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం, గోదావరిఖని ప్రధాన పారిశ్రామిక ప్రాంత ప్రజల అవసరాలను మాత్రం విస్మరించిందని విమర్శిం చారు. అన్ని అర్హతలు, రవాణా సౌకర్యాలు ఉన్నప్పటికీ స్వార్థ రాజకీయాల కారణంగా గోదావరిఖనికి దక్కాల్సిన జిల్లా కేంద్ర హోదా పెద్దపల్లికి వెళ్లిపోయిందని పేర్కొన్నారు. అప్పట్లో రామగుండాన్ని రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చేస్తామని పాలకులు ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రామగుండం నియోజకవర్గంలోని 60 డివిజన్లలో సుమారు 1.78 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారని, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, భూ సంబంధిత సేవలు తదితర రెవెన్యూ పనుల కోసం దూరంలోని కార్యాలయానికి వెళ్లాల్సి రావడం వల్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణ భారం, సమయ వృథాతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిఖని పట్టణ కేంద్రంలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా లక్షలాది మంది ప్రజలకు పరిపాలనా సేవలు చేరువ అవుతాయని పేర్కొన్నారు. అలాగే రామగుండాన్ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడం ద్వారా పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ప్రజల చిరకాల డిమాండ్‌ను వెంటనే నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాక్షురాలు చంద్రకళ, కార్యదర్శి కొంకటి రవి, కంది సుజాత, సరిత లక్ష్మి, రామాదేవి, మండల శ్రీనివాస్, షీరీష, శుశీల, శారదా, మల్లేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.





## మడిపల్లి గ్రామంలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ...

**జమ్మికుంట, జులై 9 (జనం సాక్షి):**
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో గురువారం 10 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో మంజూరైన మహిళా సంఘం భవనానికి గ్రామ సర్పంచ్ పసుల తిరుమల భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ,మహిళల సంక్షేమం కోసం మహిళా సంఘ భవన నిర్మాణం చేయడం జరుగుతుందని ఇది పూర్తయితే మహిళలు తమ సంఘాలకు సంబంధించిన కార్యక్రమాలను ఈ భవనంలో నిర్వహించు కోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనాథ్,వార్డు సభ్యులు సాయిరాం రాణి, సీఏలు పరమేశ్వరి,స్వప్న ల తో పాటు మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాలని ఎన్నికలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి..

**ముత్తారం జులై 09(జనంసాక్షి):**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని ముత్తారం మాజీ ఎంపీపీ లక్కారం గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు 9 గంటలు మాత్రమే కరెంట్ ఇస్తున్నారు. 24గంటల కరెంట్ లేక రైతులు పొలాల వద్దకు వెళ్లలేకపోతున్నారు" అని అన్నారు.వరి,మొక్కజొన్న,పత్తి పంట లకు నీళ్లు పెట్టడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి 12 గంటల తర్వాత కరెంట్ వస్తే పాములు, దోమల భయంతో పొలా నికి వెళ్లలేకపోతున్నారు అని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన మాట ప్రకారం వెంటనే 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి. లేకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు.ప్రభుత్వం రైతు రుణమాఫీ,ఇతర పథకాలు అమలు చేసినా కరెంట్ సమస్యతో రైతులు నష్టపోతున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆరవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**చొప్పదండి ,జులై 9 (జనం సాక్షి ):**
ప్రతిష్టాత్మకమైన చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 2027- 28 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ,ప్రభుత్వ ఆమోదిత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ కే బ్రహ్మానందరెడ్డి తెలిపారు. నవోదయ విద్యాలయ సమితి, విద్య మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధర్యంలో, 2027?28 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆరవ తరగతి ప్రవేశాల కొసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ఎంట్రెన్స్ పరీక్ష, జె ఎన్ వి ఎస్ టి2027కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను చేసుకోవాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ప్రస్తుతం గంగాధర, హుజూరాబాద్, కరీం నగర్, మహదేవపూర్, మంథని , పెద్దపల్లి, సిరి సిల్ల , సుల్తానాబాద్, వేములవాడ బ్లాకులో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే జవ హర్ నవోదయ విద్యాలయ కరీంనగర్లో ప్రవేశం కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నవంబర్ 28 శనివారం రోజున ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు .
https://navodaya.gov.in
https://cbseitms.rcil.gov.in/nvs/
వెబ్ సైట్ల ద్వారా ఉచితంగా ఈనెల 31 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి జగిత్యాల జిల్లాలోని మూడు బ్లాకులు, జగిత్యాల, మల్యాల్, మెట్పల్లిలో చదువుతున్న ఐదవ తరగతి విద్యార్థులు మాత్రమే జగిత్యాల జిల్లాలో నవోదయకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలు, అవసరమైన దృవపత్రాలు, దరఖాస్తు విధానం కోసం సంబంధిత జవహర్ నవోదయ విద్యాలయను సంప్రదించాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .

## బాల కార్మిక నిర్మూలనకు సమాజమంతా కృషి చేయాలి: వలస సుభాష్ చంద్రబోస్

**కరీంనగర్ టౌన్, జూలై 9,(జనంసాక్షి)**



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసినప్పుడే బాల కార్మికులు లేని సమాజం నిర్మించగలమని బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ అన్నారు.గురువారం కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బాలల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. బాలలతో ఎక్కడైనా పని చేయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ప్రతి చిన్నారి తప్పనిసరిగా పాఠశాలలో చదవాలని, బడి మానేసిన పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్న ఆయన, గత రెండు దశాబ్దాలుగా బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా తమ సంస్థ కృషి చేస్తోందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసినప్పుడే బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయడంతో పాటు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేయాలని, ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వలస సుభాష్ చంద్రబోస్ కోరారు.




## చిప్పలపల్లి సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్ కు బి ఆర్ ఎస్ నేతల నివాళులు

**ముస్తాబాద్ జులై 09( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ మా శేట్టీ లచ్చయ్యకు వివిధ పార్టీల నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆయనతో ఉన్నటువంటి స్నేహం చెప్పుకుంటూ బాధపడ్డారు. గ్రామస్తులు శ్లోక సముద్రంలో మునిగిపోయారు మా గ్రామ సర్పంచ్ మాకు చేసినటువంటి సేవలు మర్చిపోలేము తాగునీటి సమస్య హెల్త్ క్యాంపులు నిర్వహించి గ్రామంలోన ఏ సమస్య అయినా నా సమస్యగా భావించి ప్రజలకు ఏ సమస్య లేకుండా తీర్చిన నేత ఇక లేరా అని కన్నీరు పెట్టుకుంటున్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, కల్వకుంట్ల గోపాలరావు, మాజీ జెడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్, ఏనుగు విజయ రామారావు, బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్ , వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మండల నాయకులు జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌కు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు

**విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి: జిల్లా ప్రధాన కార్యదర్శి జి. భీమా సాహెబ్**

**కరీంనగర్ టౌన్, జూలై 09, ( జనంసాక్షి)**
రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రేపు నిర్వహించ నున్న విద్యాసంస్థల బంద్‌కు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. భీమా సాహెబ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో విద్యారంగం అనేక సమస్యలతో సతమతమవుతోందని, విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని విమర్శించారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌కు తెలంగాణ గిరిజన సంఘం పూర్తి మద్దతు ఇస్తోందని జి. భీమా సాహెబ్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అన్న-అక్క మెంటార్షిప్ కింద ఏఐ, డిజిటల్ లెర్నింగ్ తరగతులు ప్రారంభం

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాల కామర్స్ విద్యార్థుల వినూత్న సేవలు

**కరీంనగర్ టౌన్, జూలై-09, ( జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'అన్న-అక్క మెంటార్షిప్' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలకు చెందిన బీకాం, బీబీఏ ఐదో సెమిస్టర్ విద్యార్థులు, బీకాం (ఆర్వో) మూడో సెమిస్టర్ విద్యార్థులు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ టి. రాజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు భవిష్యత్ సాంకేతిక ప్రపంచంలో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్న-అక్క మెంటార్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులు చిన్నారులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన కల్పిస్తూ మార్గనిర్దేశం చేయడం అభినందనీయమని చెప్పారు. జిల్లా నోడల్ అధికారి మధు రాజేష్ మాట్లాడుతూ, డిగ్రీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్, పైథాన్ ప్రోగ్రామింగ్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్




థింకింగ్ వంటి ఆధునిక అంశాలపై శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల కామర్స్ విభాగ నోడల్ అధికారి డాక్టర్ ఎం. మల్లారెడ్డి మాట్లాడుతూ, కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ఐదో సెమిస్టర్ విద్యార్థులు మంకమ్మతోట ప్రభుత్వ బాలికల పాఠశాల, వెధిర, గుండి, గోపాలరావుపేట్, హిమ్మత్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాల, గంగాధర ఆదర్శ పాఠశాల, కేజీబీవీ, వన్నారం, కొక్కరకుంట తదితర ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ తరగతులను ప్రారంభించారని తెలిపారు. సెప్టెంబర్ 30 వరకు మొత్తం 30 గంటల పాటు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ టి. రాజయ్య, ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, నోడల్ అధికారులు మధు రాజేష్, డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ఎం. ఆంజనేయులు, గుర్రం రాజేందర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ హర్ జ్యోతి కౌర్, సమన్వయకర్తలు డాక్టర్ ఆర్. రామకృష్ణ, డాక్టర్ బూర్ల నరేష్, టి. అరవింద్, కే. రాములు, కే. నాగరాజు, సీహెచ్. పూర్ణచందర్, గౌతమి ప్రజ్ఞ, డాక్టర్ పాత అశోక్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలిసిన మాజీ పీహెచ్ సి చైర్మన్ కోలేటి

**గోదావరిఖని, జనంసాక్షి :**
మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్వగృహంలో గురువారం సర్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులు, నియోజకవర్గాల ఇన్చార్జిల మీటింగులో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా హాజరై దిశ దశలను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో అంబర్పేట ఇన్చార్జి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



# మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**గంభీరావుపేట జూలై 09 (జనంసాక్షి);**
గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో బంగ్లా రమేష్ కుమారుడు బంగ్లా అన్వేష్ గౌడ్ కొన్ని రోజుల కిందట మరణించడం జరిగింది వారి జ్ఞాపకార్థం స్టేట్ బ్యాంక్ (ఎస్బిఐ) సిబ్బంది నిత్యావసర వస్తువులను మా వృద్ధాశ్రమంలోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు, పండ్లు తదితర అవసరమైన వస్తువులను ఆశ్రమ లో అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మల్లుగారి నర్సగౌడ్ ,మాట్లాడుతూ రమేష్ గౌడ్ చిన్న వయసులోనే మరణించడం జీర్ణించుకోలేని విషయం, కానీ ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ఎదిగిన కొడుకు కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు ఈ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు, మా వృద్ధాశ్రమ తరపున వారికి ఆత్మ శాంతి చేకూర్తుందని తెలిపారు, మీతో పాటు ఎస్బిఐ బ్రాంచ్ వారు కుటుంబ సభ్యులు ఉన్నారు.




# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

చొప్పదండి, జూలై 9 (జనం సాక్షి ):
ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడంలో బాధ్యత వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస -గంగయ్య తో కలిసిమొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మొక్కల సంరక్షణ తోటే మానవ మనుగడ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించి చొప్పదండి పట్టణమును హరిత పట్టణముగా మార్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ ,రాజేశ్వరి -తిరుపతి, రాజన్నల రాజు, పిట్టల వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, నాయకులు కొత్త గంగారెడ్డి, కొట్టే అశోక్, చిల్ల శ్రవణ్ కుమార్, జిత్త కుమార్ ,వడ్లూరి శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ: రాష్ట్ర అధ్యక్షుడు డా. రావుల కృష్ణ

## కరీంనగర్‌లో ఘనంగా 78వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం - జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, జూలై 09 ( జనంసాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగి కోట్లాది మంది విద్యార్థులను చైతన్యవంతం చేస్తోందని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డా. రావుల కృష్ణ అన్నారు. జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కోర్టు చౌరస్తా నుంచి గీత భవన్ వరకు వందలాది మంది విద్యార్థులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి, విద్యార్థి చైతన్యాన్ని ప్రతిబింబించే నినాదాలతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు.

సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. రావుల కృష్ణ మాట్లాడుతూ, 1949 జూలై 9న స్థాపించబడిన ఏబీవీపీ గత 78 ఏళ్లుగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య కోసం ఉద్యమాలు, జాతీయ పునర్నిర్మాణం, సామాజిక సేవ, నాయకత్వ వికాసం వంటి అనేక రంగాల్లో విశేష సేవలు అందిస్తోందన్నారు. ఏబీవీపీ సిద్ధాంతమైన జ్ఞానం, శీలం, ఏకత త్రిసూత్రం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. జ్ఞానం వ్యక్తిత్వాన్ని, శీలం సమాజ విశ్వాసాన్ని, ఏకత దేశ సమగ్రతను బలోపేతం చేస్తాయని చెప్పారు. విద్యార్థులు కేవలం ఉద్యోగం కోసం చదివే వ్యక్తులుగా కాకుండా దేశ భవిష్యత్తును నిర్మించే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఏబీవీపీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, నాణ్యమైన విద్య, పారదర్శక విద్యా విధానం, క్యాంపస్ అభివృద్ధి, అవినీతి నిర్మూలన వంటి అంశాలపై ఏబీవీపీ పలు ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు. అలాగే రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సైబర్ భద్రతపై అవగాహన, డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తోందన్నారు.

అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వేలాది మంది ఏబీవీపీ కార్యకర్తలు జైలు శిక్షలను సైతం ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. దేశ




సమైక్యత, జాతీయ భద్రత, సరిహద్దుల రక్షణ, అక్రమ చొరబాట్ల నియంత్రణ వంటి జాతీయ అంశాలపై కూడా ఏబీవీపీ నిరంతరం తన గళాన్ని వినిపిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, నగర కార్యదర్శి యోగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి, గర్ల్స్ కన్వీనర్ నిత్య, జోనల్ ఇన్‌చార్జీలు ఆకాష్, ప్రశాంత్, కార్యకర్తలు శివ, నవీన్, యశ్వంత్, కావ్యతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# మానవత దృక్పథాన్ని చాటుకున్న పోలీస్ సిబ్బంది

**ముస్తాబాద్ జులై 9( జనంసాక్షి)**
17వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ సి' కంపెనీ సిబ్బంది వార్షిక రిఫ్రెషర్ కోర్స్ (ఏ ఆర్ సి )లో భాగంగా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో ఉన్న అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని బుధవారం సందర్శించారు. బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడిన పోలీసులు వారి ఆరోగ్య పరిస్థితులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బియ్యం, పప్పులు, వంటనూనెతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. పోలీసు సిబ్బంది చూపిన ప్రేమాభిమానాలకు వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి ఆశీర్వాదాలు అందించారు. సమాజ సేవలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో పోలీసుల అనుబంధం మరింత బలపడుతుందని, సేవాభావాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ జె. రాందాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జె. రాందాస్, కంపెనీ ఆర్ఐ బండి కుమారస్వామి, ఆర్ఎస్ఐ సిరాజొద్దీన్, గూడెం గ్రామ సర్పంచ్ తాటి పెల్లి శంకర్, అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాకులు కూర సావిత్రి, పద్మ, విజయ, ఏఆర్సీ శిక్షణలో పాల్గొంటున్న సి' కంపెనీ పోలీసు సిబ్బంది, శిక్షకులు, ఇతర అధికారులు, గ్రామస్థులు వికలాంగులు వృద్ధులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఒల్లెపుచందు



**ముస్తాబాద్ జులై 9 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ పులి చేరుకుంటా మైసమ్మ దేవాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు 20వేల రూపాయలు విరాళం అందించిన ముస్తాబాద్ మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు ఒల్లేపు చందు .అలాగే ఆలయం వద్ద భక్తులు కూర్చోవడానికి సిమెంటు బెంచీలను అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున చందు గారికి ధన్యవాదాలు తెలియజేయడంతో పాటు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, శీల ప్రశాంత్, పుల్లూరి రవి, బద్దిపడి నందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిరకాల కల నెరవేరిన తుర్తి గ్రామ ప్రజల కల

**అంగన్వాడి భవనానికి నిధులు మంజూరు చేసిన కేంద్ర హోంమంత్రి బండి సంజయ్**

**కథలాపూర్ జూలై 9 (జనంసాక్షి):** కేంద్రమంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గౌరవతో తుర్తి గ్రామంలో ఏళ్లు గడుస్తున్న పిల్లలకు సరైన నీడ లేక చెట్ల కింద కూర్చొని చదువు నేర్చుకుంటున్నారు అని చెప్పడంతో సాధ్యం కానటువంటి అంగన్వాడి కేంద్ర బిల్డింగుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ రిక్వెస్ట్ ద్వారా తుర్తి గ్రామానికి అంగన్వాడి కేంద్రం అప్రూవల్ ఇవ్వడం జరిగింది కావున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి తుర్తి గ్రామ ప్రజల తరపున మరియు గ్రామ శాఖ బిజెపి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇందుకు సహకరించిన వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి శ్రీ చెన్నమనేని వికాస్ రావు కి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపికృష్ణ కి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రాచమడుగు వెంకటేశ్వరరావు కి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కరండ్ల మధుకర్ కి వేములవాడ నియోజకవర్గ నాయకులు శ్రీ కొడిపెల్లి గోపాల్ రెడ్డి కి కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి కి తుర్తి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు





## బ్రహ్మణపల్లి లో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి

# భూమి పూజ శంకుస్థాపన

## సర్పంచ్ మండల కుమారస్వామి

**వీణవంక జులై 9 (జనంసాక్షి)**
వీణవంక-మండలంలోని బ్రహ్మణపల్లి లో గ్రామ ప్రజల ఆరోగ్యానికి, తాగునీటి ఇబ్బందులను దూరం చేయడానికి బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ మండల కుమారస్వామి గ్రామంలో కొత్తగా నిర్మించే వాటర్ ప్లాంట్ భూమి పూజ శంకుస్థాపన చేశారు.గ్రామంలో ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ,గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న వాటర్ ప్లాంట్ నిర్మాణానిక ఆయన శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన,సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ఈ వాటర్ ప్లాంట్ పనులను ప్రారంభించామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత కాలంలోనే దీనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.



## ఆగిన భూ భారతి... గోస పడుతున్న రైతులు..

**ముస్తాబాద్ జులై 9( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలంలో భూ భారతి వెబ్సైట్ మొరాయించడంతో భూమి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని బీఆర్ఎస్ పార్టీ యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి అన్నారు. రిజిస్ట్రేషన్లకు కోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులతో కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ సాంకేతిక లోపాల కారణంగా సర్వర్లు పనిచేయకపోవడంతో భూముల క్రయవిక్రయాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయని, దీంతో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్లాట్ బుకింగులు పెండింగ్లో పడిపోయాయని, స్లాట్లు బుక్ చేసుకున్న రైతులు రిజిస్ట్రేషన్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ సైట్ రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న ధరణి పేరు భూభారతి పెట్టి చేసింది ఏమీలేదని గతంలోనే ధరణి చక్కగా పని చేసేదని అన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజూ వేలాది సంఖ్యలో జరగాల్సిన లావాదేవీలు ఆగిపోయాయని, అప్పులు చేసి భూములు కొన్నవారు, ఆర్థిక అవసరాల కోసం అత్యవసరంగా భూములు అమ్ముకుంటున్న వారు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, సంబంధిత ఉన్నతాధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి సాంకేతిక లోపాలను సరిదిద్దాలని, త్వరితగతిన భూ భారతి సైట్ను పునరుద్ధరించి రైతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు పాల్గొన్నారు.



## చాకలివానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కేసీఆర్

**గన్నేరువరం, జులై 09 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలం చాకలివానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కూన చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.ఈసందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ కూన సంతోష్ శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కూన రామకృష్ణ, కూన యాదగిరి, కూన నర్సయ్య, కూన కొమురయ్య, కూన రవి, రేపాక బాబు, కూన కాంతయ్య, రమేష్, యాదగిరి, కమలాకర్, బిక్షపతి,రవి సంజీవ్, సాయికుమార్,రామంచ నర్సయ్య,సుక్కపాక టిక్కు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిమాన్షు బాబు ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలి బిఆర్ఎస్,వి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**సిరిసిల్ల టౌన్ జులై 9 (జనంసాక్షి)**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే,సీ,ఆర్ మనవడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనయుడు కల్వకుంట్ల హిమాన్షు బాబు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని వేడుకుంటూ గురువారం సిరిసిల్లలోని శ్రీ మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.బి,ఆర్,ఎస్,వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజల్లో, శ్రీ మైసమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో హిమాన్షు బాబు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, సదుల శేఖర్, బిక్కనేవేణు యాదవ్, తడిగే రాజు, పరశురాములు, నవీన్ తదితరులు పాల్గొని, హిమాన్షు బాబు త్వరగా కోలుకోవాలని శ్రీ మైసమ్మ తల్లిని ప్రార్థించారు.

## నర్సింగాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేత

**వీణవంక జులై 9( జనంసాక్షి)**
వీణవంక మండలంలోని నర్సింగపూర్ గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు గురువారం రోజున నర్సింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించడం జరిగింది.లబ్ధిదారులు
1)శివరాత్రి యాదమ్మ,
2)శ్రావణపెల్లి శ్వేత
3)రాచర్ల సప్న,లకు గ్రామ సర్పంచ్ జడల రమేష్,వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగాడి రాజిరెడ్డి,వీణవంక మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పోతరవేన సతీష్ కుమార్,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు సింగిరెడ్డి రమ సమ్మిరెడ్డి,కండె మహేందర్,గ్రామ కార్యదర్శి ఓర్సు సురేష్,వార్డ్ మెంబర్లు ఉయ్యాల శ్రీకాంత్,శేఖర్,తిరుపతి కాంగ్రెస్ నాయకులు సబ్బని శ్రీనివాస్, తాటికంటి తిరుపతి తోపాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# భిక్కనూరులో అనుమతి లేని నిర్మాణాలపై గ్రామపంచాయతీ ఉక్కుపాదం

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**భిక్కనూరు జూలై 09 (జనం సాక్షి):** భిక్కనూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారన్న ఫిర్యాదులు అందడంతో గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలో వివిధ ప్రాంతాలను పరిశీలించిన అధికారులు అనుమతి లేకుండా నిర్మించిన భవనాలు,షెడ్లు, ఇతర నిర్మాణాలను గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించే ప్రక్రియను గ్రామపంచాయతీ సిబ్బంది ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, ప్రణాళికాబద్ధమైన నిర్మాణాలు, రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు ముందుగా గ్రామపంచాయతీ నుంచి అనుమతులు పొందడం తప్పనిసరి అని తెలిపారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో పలు సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని,అందుకే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతి నిర్మాణానికి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి పౌరుడు ఇల్లు, వాణిజ్య సముదాయం,షెడ్డు లేదా ఇతర శాశ్వత నిర్మాణాలు చేపట్టే ముందు సంబంధిత పత్రాలతో గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసి అనుమతులు పొందిన తర్వాతే పనులు ప్రారంభించాలని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారు వెంటనే గ్రామపంచాయతీ అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు.అనుమతి లేకుండా చేపట్టే నిర్మాణాలపై గ్రామపంచాయతీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైతే నిర్మాణాలను తొలగించే చర్యలు కూడా కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు. గ్రామ ప్రజలు నిబంధనలను పాటించి గ్రామాభివృద్ధికి సహకరించాలని,అనుమతులు



పొందకుండా ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభించవద్దని విజ్ఞప్తి చేశారు.



# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**భిక్కనూరు జూలై 09 (జనంసాక్షి)** భిక్కనూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు కొండాపురం స్వప్న,స్వామి,బసగళ్ల సత్తెమ్మ, ఎల్లం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లలో కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ కార్యక్రమానికి హాజరై గృహప్రవేశం చేసిన కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేశారు అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని,ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం మరియు ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, భిక్కనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా భిక్కనూరు మండలం ముందంజలో నిలిచేలా అధికారులు, ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా త్వరలో పూర్తి చేసి అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ పున:నిర్మాణ కమిటీ చైర్మన్ లింబాద్రి, మైపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి,ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనగామ త్రిలింగ రాజరాజేశ్వరి ఆలయానికి తక్షణ మరమ్మతులు చేపట్టాలి..

## - సీపీఐ నేత తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ లో ఉన్న పవిత్ర త్రిలింగ రాజరాజేశ్వరి దేవాలయంలో పలు సమస్యలు ఉన్నాయని, నిత్యం



దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఆలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన పైకప్పు నుండి వర్షపు నీరు కారుతుందని, ఆలయం పైకప్పు లీకవుతుంది. వర్షపు నీరు లోపలికి రాకుండా తక్షణం మరమ్మతులు చేయాలని, గాలి దుమారానికి రేకులు ఊడిపోయాయని, ప్రాంగణంలో ఉన్న రేకుల పందిరి గాలి దుమారానికి దెబ్బతిందని, పదిహేను రోజులు గడిచినా సంబంధిత అధికారులు స్పందించక పోవడం సరైంది కాదని, వెంటనే కొత్త రేకులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ఆలయం చుట్టూ పనికిరాని మొక్కల గుబురు విపరీతంగా పెరిగిందని, దీనివల్ల పాములు, విషపు పురుగులు తిరుగుతున్నాయని,భక్తులకు ప్రమాదం పొంచి ఉందని, వీటిని వెంటనే తొలగించాలని డిమాండ్.అదేవిధంగా ఆలయ పరిసరాలు శుభ్రంగా లేవని, మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని,ఆలయ అభివృద్ధి, నిర్వహణ బాధ్యతను దేవాలయ కమిటీ తీసుకోవాలని, మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి, దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పై సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# తాహసిల్దార్ నూతన కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలించిన డిఆర్ఓ గీత

**ఇందల్వాయి, జనంసాక్షి**

ఇందల్వాయి మండల కేంద్రంలోని మండల నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన చేయడానికి నిజామాబాద్ జిల్లా డి ఆర్ ఓ గీత స్థల పరిశీలన చేశారు. అనంతరం తాసిల్దార్ బాలయ్య తో మాట్లాడుతూ తాసిల్దార్ భవన నిర్మాణాల పత్రాలను జిల్లా కార్యాలయానికి సమర్పించవలసిందిగా పూజించారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యాలయాలు నిర్మించడానికి ఒక్కో మండలానికి రెండు కోట్ల 25 లక్షల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు రాష్ట్రంలో నూతన మండల కార్యాలయాలు నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కృషితో ఇందల్వాయి మండలానికి నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలయ్య,, డిప్యూటీ తాసిల్దార్ శైలజ,ఆర్ఐ ప్రవీణ్ ప్రవీణ్ , రెవెన్యూ సిబ్బంది. జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మేడిపల్లి, జూలై 9 (జనంసాక్షి):** జగిత్యాల అగ్రికల్చర్, మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో బేటీ బచావో-బేటీ పడావో పథకం కింద అర్హులైన బాలికలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందించనున్నట్లు జిల్లా సంక్షేమ అధి కారి ఆడెపు భాస్కర్ తెలిపారు. ఆధునిక సాంకేతికతో ఉపాధి అవకాశాలను మెరుగు పర్చే లక్ష్యంతో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో వీడియో ఎడిటింగ్, ఫొటో డిజైన్ శిక్షణకు 18సంవత్సరా ల్లోపు వారై పదో తర గతి ఉత్తీర్ణత ఉండాలన్నారు. ఆసక్తి గల బాలికలు ఈనెల 15లోపు దరఖాస్తులు సమ ర్పించాలన్నారు. వివ రాలకు 9493108655 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

## సేంద్రీయ వ్యవసాయ సాగు పై అవగాహన

**చొప్పదండి, జూలై 9 (జనం సాక్షి ):** మండలంలోని మల్లన్న పల్లెలో రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు సేంద్రియ వ్యవసాయ సాగు పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు జీవఎరువులు వివిధ రకాల కషాయం తయారీ విధానాలు ,ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, పురుగు నియంత్రణకు నీమాస్త్రం,అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం తయారీ విధానాల గురించి రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. తద్వారా నేల సారం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టి ఆర్ వి కె శాస్త్ర వేత్త మధుకర్ రావు , ఎం ఏ ఓ మమత , ఏ ఈ ఓ లు కవిత , రమ్య జ్యోత్స్న , సంపత్ , అధికారులు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జ్ఞానం, శీలం, ఏకత, ఏబీవీపీ లక్ష్యం

- సిరిసిల్లలో ప్రధాన రహదారుల గుండా ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ
- అంబేద్కర్ చౌరస్తాలో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ
- ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ సందీప్

**సిరిసిల్ల టౌన్ జులై 9 (జనంసాక్షి)** ఎప్పుడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జాతీయ సేవలో ముందుంటుందని, ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ సందీప్, జిల్లా కన్వీనర్ రాజు, కార్తీక్ లు అన్నారు.78వ ఎ,బి,వి,పి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ విద్యార్థి దినోత్సవం ను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని ప్రధాన వీధుల గుండా మహా ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అనేది జ్ఞానం, శీలం, ఏకత అనే మూడు అంశాలతో ముందుకు వెళుతుందన్నారు. భారత జాతీయ వాదంతో ప్రజాసేవలో, జాతీయ సేవలో ముందుండే ఆర్గనైజేషన్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు. విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి పోరాడి అవసరమైతే జైలు గోడలను కూడా ముద్దాడిన, లాఠీ చార్జీలు జరిగినా, లాఠీ దెబ్బలకు కూడా వెనుకడుగు వేయని వారు ఏ,బీ,వీ,పీ కార్యకర్తలని తెలిపారు. తాము ఏబీవీపీ కార్యకర్తలమని ప్రతి కార్యకర్త గొప్పగా చెప్పుకుంటాడని అలాంటి ఆర్గనైజేషన్ తమదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ కార్యదర్శి ధనుష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలి

○నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

○కాంగ్రెస్ హయంలోనే ఆలయాల అభివృద్ధి

○బీజేపీ వాళ్ళు జైశ్రీరామ్ అంటూనే రాములోరి సొమ్ములో అక్రమాలు చేస్తున్నారు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 09 జనంసాక్షి** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాల అభివృద్ధి సాధ్యమవుతోందని, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ శివారు మాధవ్‌నగర్ సాయి బాబా ఆలయంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను వేద పండితులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఆలయ పాలకవర్గ నూతన చైర్మన్ పొలసాని మీనా-శ్రీనివాస్ లతో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ..

ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగితే సమాజంలో శాంతి, సామరస్యం నెలకొంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సహా అనేక ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తేనే హిందువులు అయిపోరు. శ్రీరాముడి ఆదర్శాలను ఆచరించడమే నిజమైన భక్తి" అని వ్యాఖ్యానించారు. అయోధ్య రామమందిరానికి సంబంధించిన నిధుల వినియోగంలో కూడా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు గమనిస్తున్నారని



అన్నారు. దేవాలయాల ఆదాయం, ఆస్తులు భక్తుల విశ్వాసానికి ప్రతీకలని, వాటి నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సాయి బాబా ఆలయ నూతన పాలకవర్గం భక్తులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం టెంపుల్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆధ్యాత్మిక క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. డిచ్‌పల్లి ఖిల్లా రామాలయ అభివృద్ధికి రూ.3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు.

అలాగే గుండారం?మల్కాపూర్‌లోని అనంత పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ వ్యాప్తంగా మరో ఎనిమిది నూతన ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ చైర్మన్ పొలసాని మీనా-శ్రీనివాస్, డైరెక్టర్లు, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తరుణ్, శ్రీనివాస్,వినోద్, రాంచందర్ గౌడ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు జనార్ధన్,గోవర్ధన్ రెడ్డి, సంజయ్, ప్రజాప్రతినిధులు, స్థానిక బర్దిపూర్ సర్పంచ్ భాస్కర్, నాయకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ తోనే న్యాయం జరుగుతుంది

○బీఆర్ఎస్ అప్పుల పాలు చేసి కాంగ్రెస్ ను విమర్శించడం సబబు కాదు..

○అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే ..

○మాజీ మేయర్, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 09 జనంసాక్షి:** బీ ఆర్ ఎస్ అప్పుల పాలు చేసి కాంగ్రెస్ ను విమర్శించడం సబబు కాదనీ మాజీ మేయర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు. గురువారం ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తూ, అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లనే అభివృద్ధి కొంత ఆలస్యం ఆవుతుందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అభివృద్ధి చేయడం లేదని కాంగ్రెస్ విమర్శించడం సబబు కాదన్నారు. ఎప్పటికైనా సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ తోనే న్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తెలంగాణ కు దౌర్భాగ్యపు పరిస్తితి వచ్చేలా చేశారన్నారు. అప్పులకుప్పగా మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయడం లేదని మాట్లాడడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఈ రాష్ట్రం ఇలా ఉండడానికి కారణం బి ఆర్ ఎస్ కాదా అని ప్రశ్నించారు. సోనియాగాంధీ చొరవ వల్లనే తెలంగాణ వచ్చిందనీ,. ఇచ్చిన మాట ప్రకారం బిల్లు పెట్టించి ఆమోదించేలా చేశారన్నారు. దేశం



కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ, దేశానికి రాష్టానికి స్వతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రాన్ని జిల్లాను ఇంకా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, రేవంత్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఆయనను మించిన నాయకుడు లేడన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణను అభివృద్ధి చేయడం కోసం సెలవు తీసుకోకుండా అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. నిజామాబాద్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తుందని, అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారని, కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారన్నారు. కష్టపడి పని చేసిన వారికి పదవులు వస్తాయని, ఇలాంటి పదవులు లేకున్నా తాను ప్రజల కోసం పనిచేస్తున్నానన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు డ్యూయల్ డెస్కుల పంపిణీ..

## విద్యార్థుల సౌకర్యమే లక్ష్యం: విపుల్ జైన్

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 9 (జనం సాక్షి):** కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న కేపీ రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల కోసం డ్యూయల్ డెస్క్‌లను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విపుల్ జైన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత వల్ల విద్యార్థులు చదువులో వెనుకబడకూడదనే సంకల్పంతో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు సుమారు రూ.5 కోట్ల వ్యయంతో డ్యూయల్ డెస్క్ బెంచీలను ట్రస్ట్ ద్వారా అందజేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ఏ విద్యార్థి కూడా నేలపై కూర్చొని చదవాల్సిన పరిస్థితి లేకుండా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మేర డ్యూయల్ డెస్క్‌లను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ఇంతటితో ముగిసేది కాదని, రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం నిధులతో పాటు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి తన సొంత నిధుల ద్వారా కూడా సమకూర్చేందుకు కృషి చేస్తారని విపుల్ జైన్ పేర్కొన్నారు.

## వికసిత్ భారత్ కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**కామారెడ్డి ప్రతినిధి జులై 9 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకుల కోసం మై భారత్ పోర్టల్ ద్వారా యువకులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాల వివరాలు పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి, ఇతర జిల్లా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

**అయ్యప్ప పౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో..**

**ఆర్మూర్,జూలై 9(జనంసాక్షి):** ఆర్మూర్ క్షత్రియ సమాజ్ లో ఇటీవల నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు ఘటడి ఆనంద్, డీకే రాజేష్ లకు మున్సిపల్ మాజీ చైర్మన్, అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ శాలువలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో గురువారం సన్మానించారు. నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులను అయ్యప్ప శ్రీనివాస్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ చేపూర్ గణేష్,సభ్యులు షేర్ ఒడ్డెన్న, చేపూర్ ధనుంజయ్,అలిశెట్టి నరేష్,వజ్ర వడ్డెన్న,గంగా సింగ్,సన్నీ,క్షత్రియ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

## క్షేత్రస్థాయిలో అమలు తీరును పరిశీలించిన జిల్లా పాలనాధికారి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 09 జనంసాక్షి :** పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఎస్ఐఆర్ లో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియలను కలెక్టర్ గురువారం పలు ప్రాంతాల్లో సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజామాబాద్ రూరల్ పరిధిలోని గాంధీనగర్ తండా, గూపన్ పల్లి గ్రామాలలో, నిజామాబాద్ నగరంలోని శంకర్ భవన్ పాఠశాలలో ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ వివరాల, నమోదు తీరును నిశితంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఎంత శాతం పూర్తయ్యింది, ఓటర్లు అందరికీ ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయిందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో లేని ఓటర్లకు కూడా సమాచారం అందించాలని, గడువు లోపు వారు తమ ఎన్యూమరేషన్ ఫారంలు తిరిగి అందించేలా చూడాలన్నారు. జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారి ఎన్యూమరేషన్ ఫారంలను జాగ్రత్తగా పరిశీలించాలని, వివరాలు సరి చూసుకున్న మీదట వారి కుటుంబ సభ్యుడి సంతకంతో తీసుకోవచ్చని కలెక్టర్ బీఎల్ఓ లకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ ను ఏకకాలంలో సమాంతరంగా నిర్వహించాలని అన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపర్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని బీఎల్ఓ సూపర్వైజర్లను ఆదేశించారు. ఓటర్లతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ఓటరు మ్యాపింగ్ విషయంలో సహకారం అందించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ దగ్గర ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండాలని అన్నారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తిస్తూ, ఓటరు జాబితాలో మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, సకాలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఓ లకు తగిన సహకారం అందించాలని అన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, తహసీల్దార్ వినయ్ సాగర్ తదితరులు ఉన్నారు.



# పెద్దవాల్గోట్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసీల్దార్

**సిరికొండ, జూలై 09 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రవీందర్ రావు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో పేర్ల సవరణ, చిరునామా మార్పులు, పేర్ల తొలగింపులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని బీఎల్వోలు, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని, అవసరమైన పత్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ ప్రజలు కూడా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనిత నర్సింగ్, ఉపసర్పంచ్ రాము, బీఎల్వోలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమం సజావుగా కొనసాగుతుండటంతో తహసీల్దార్ సంతృప్తి వ్యక్తం చేశారు.



# "చిన్న పొరపాటు.. జీవితాన్ని నాశనం చేస్తుంది"

## విద్యార్థులకు పోలీసుల విలువైన సూచనలు

**మాచారెడ్డి, జూలై 9 (జనంసాక్షి):** యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రేమ మోసాలు, మాదక ద్రవ్యాల వ్యసనం, సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్ వంటి ప్రమాదాలపై పాల్వంచ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు కళాబృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించింది. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల సమాచారం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లను కూడా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో అరుణోదయ నాగన్న కు నివాళులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జులై 09: జనంసాక్షి** ఇటీవల మరణించిన కామ్రేడ్ అరుణోదయ నాగన్న కు తెలంగాణ యూనివర్సిటీ లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందర పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ కామ్రేడ్ నాగన్న సమాజ మార్పుకు ప్రజాయుద్ధ పంథా మార్గమని, ప్రజల విముక్తి నూతన ప్రజాస్వామిక విప్లవంతోనే సాధ్యమని నమ్మి తాను ఎంచుకున్న రాజకీయాల పట్ల తుది శ్వాస వరకు అవిరామంగా కృషి చేశారనీ. కామ్రేడ్ అరుణోదయ నాగన్న తెలంగాణ ఉద్యమం నుండి నేడు మరణించే వరకు కూడా ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ తన పాటలతో ప్రజలను చైతన్యం చేశాడని, నిజామాబాద్ జిల్లా లో జరిగిన పి డి ఎస్ యూ మహాసభల్లో తన పాటలతో విద్యార్థులను ఉర్రూత లూగించాడని గుర్తు చేశారు, నేటి ఫాసిస్ట్ కాలంలో ప్రజల తరపు నిక్కచ్చిగా నిలబడిన కామ్రేడ్ అరుణోదయ నాగన్నను కోల్పోవడం విప్లవోద్యమానికి, భారత విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటనీ అన్నారు, నాగన్న ఆశయ సాధన కోసం ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి గౌతం రాజ్,జిల్లా నాయకులు రాకేష్,హుస్సేన్. నిఖిల్ నిజామాబాద్ నగర అధ్యక్షులు పవన్ , తే యూ నాయకులు దినేష్ కార్తీక్,జ్ఞానేశ్వర్, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

## ఆంకాలజీస్ట్,సర్జికల్ వైద్యులు చిన్నబాబు సుంకవల్లి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జులై 09 జనంసాక్షి:** ఫ్లోరోసెన్స్ గైడెడ్, రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆంకాలజీస్ట్,సర్జికల్ వైద్యులు చిన్నబాబు సుంకవల్లి తెలిపారు. గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్జికల్, ఆంకాలజీ వైద్యులు చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ.. గత దశాబ్దంలో క్యాన్సర్ చికిత్సలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ట్యూమర్ బయాలజీపై మెరుగైన అవగాహన పెరగడంతో, నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా, రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తి నయం చేయడం. ఈ మార్పులో అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో ఒకటి రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ. ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం, తక్కువ టిష్యూ డ్యామేజ్, తక్కువ రక్తనష్టం మరియు వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయన్నారు . హై-డెఫినిషన్ 3డి విజన్, ట్రెమర్-ఫ్రీ ఇన్‌స్ట్రుమెంట్స్, మనిషి చేతి కదలికలను అనుకరించే ట్విస్టెడ్ ఇన్స్ట్రుమెంట్ ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహించవచ్చు అని తెలిపారు. సాధారణంగా చెప్పాలంటే, పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎం ఎం చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారన్నారు. దీని వలన రోగికి తక్కువ నొప్పి, చిన్న మచ్చలు, తక్కువ రక్తనష్టం కలుగుతుంది. ఇంకా స్మార్ట్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) కలయికతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయన్నారు. క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో ఫ్లోరోసెన్స్-గైడెడ్ రోబోటిక్ టెక్నాలజీ ఒక విప్లవాత్మక మార్పును తీసుకువచ్చాయని, ప్రత్యేకమైన ఫ్లోరోసెంట్ రంగులను ఉపయోగించి క్యాన్సర్ కణాలను మెరిసేలా చేయడం ద్వారా, రోబోటిక్ చేతులతో అత్యంత కచ్చితత్వంతో శస్త్రచికిత్సలు చేయడం సాధ్యమవుతుందన్నారు. దీనివల్ల ఆరోగ్యకరమైన కణజాలం దెబ్బతినకుండా కేవలం కణితిని మాత్రమే సురక్షితంగా తొలగించవచ్చని, రోబోటిక్ ఫ్లోరోసెన్స్ గైడెడ్ పద్ధతుల ద్వారా శస్త్రచికిత్స చేయడం వలన రక్తస్రావం చాలా తక్కువగా ఉంటుందన్నారు. రోగులు ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండవలసి వస్తుందని సాధారణ జీవితానికి త్వరగా కోలుకుంటారన్నారు. తక్కువ నొప్పి,తక్కువ రక్తనష్టం,తక్కువ ఆసుపత్రి రోజులు,త్వరగా పనికి తిరిగి వెళ్లే అవకాశం,మెరుగైన జీవన నాణ్యత,తక్కువ మచ్చలు, కుటుంబ, భావోద్వేగ ఆర్థిక ఒత్తిడి తగ్గడం వంటివి రోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు అని తెలిపారు. ఈ విధంగా రోబోటిక్, ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీలు క్యాన్సర్ శస్త్రచికిత్సలను కేవలం వ్యాధి నివారణకే పరిమితం చేయకుండా, రోగి జీవన నాణ్యతను కాపాడే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయన్నారు. క్యాన్సర్‌ను నయం చేయడమే కాదు, రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆధునిక శస్త్రచికిత్సల లక్ష్యం అని తెలియజేశారు. ఈ సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ పిఆర్వో మధు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం.. ప్రకృతిని కాపాడుదాం



**సదాశివనగర్, జూలై9 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలం యాచారం గ్రామపంచాయతీ యందు, చింతల చెరువు కట్ట వద్ద గురువారం ఎంపీడీవో సంతోష్ కుమార్, సర్పంచ్ బానోత్ గణేష్ నాయక్ కలిసి ఈత మొక్కలు నాటరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని, పచ్చదనం పెంపొం దించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సం రక్షించాలని వారు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవి సింగ్, వార్డు సభ్యులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా గవర్నమెంట్ స్కూల్ ఉండాలి

### ఎల్ఈడి టీవీ స్పాన్సర్ చేసిన వైస్ చైర్ పర్సన్

**భీంగల్వా జులై 9( జనంసాక్షి )**
పట్టణంలో హజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఈడి టీవీ ని పాన్సర్ చేసిన మున్సిపల్ వైస్ చైర్పర్సన్ చంటి లతా నర్సయ్య. వైస్ చైర్మన్ మాట్లాడుతూ... ప్రవేట్ స్కూల్లకు దీటుగా గవర్నమెంట్ స్కూల్లో ఈ సదుపాయాలు ఉండాలనే ఉద్దేశంతో ఎల్ఈడి టీవీ ని ఇవ్వడం జరిగింది హరిజనవాడలోఉన్న పిల్లలందరినీ ప్రాథమిక పాఠశాలో హరిజనవాడల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చెప్పల గణేష్ గల్లి పెద్దమనుషులు చింతలూరి సంతోష్. దుమాల గంగాధర్వ స్కూల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రుద్రంగి జూలై 9 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని దసరా నాయక్ తండాలో శ్రీ జగదాంబ మేరమ్మ యాడి శ్రీ సంతు సేవలల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపన అనంత రం ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.తండా ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం గ్రామ పెద్దలు,నిర్వాహకులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... గిరిజనుల ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తండా ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తూంపల్లి గ్రామానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ అర్వింద్‌కు వినతి

### మార్కెట్ షెడ్ నిర్మాణానికి హామీ..

### గ్రామాభివృద్ధికి సహకరిస్తామని భరోసా

**సిరికొండ, జూలై 09 (జనంసాక్షి):**
సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ గారికి గ్రామ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ షెడ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిలో కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను కూడా ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.దినేష్ అన్న సహకారంతో ఎంపీ అర్వింద్ గారిని కలిసి వినతి పత్రం అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించారు. తూంపల్లి గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి మార్కెట్ షెడ్ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.గ్రామానికి మరిన్ని అభివృద్ధి నిధులు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తామని గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుక రాజేందర్, వార్డు సభ్యులు భూస రాజు, రవి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబాటు

### ○ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం



**కామారెడ్డి ప్రతినిధి జులై 9 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా -రైతులకు పంట పెట్టుబడి కోసం నేరుగా ఆర్థిక సహాయం నిధులను సకాలంలో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన× సందర్భంగా, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు,మరియు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలను కొనియాడారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతు భరోసా, పంట పెట్టుబడి సాయం నిధులను పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు పక్షపాత వైఖరికి నిదర్శనమని అన్నారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి ప్రభుత్వం సంపూర్ణ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని, రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# యూరియా లభ్యతను మరింత సరళతరం చేసిన ప్రభుత్వం

**సదాశివనగర్ జూలై 9 (జనంసాక్షి)**
రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీ యూరియా అందుబాటును మరింత సులభతరం చేయటం కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పారదర్శకతను పెంపొందిస్తూ, సకాలంలో యూరియా పంపిణీ చేయటం కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ యూరియా బుకింగ్ సేవను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతులు తమ సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించి, ఆపరేటర్ సహాయంతో యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల. శ్రీధర్ బాబు నేతృత్వంలో పనిచేస్తున్న మీసేవ, వ్యవసాయశాఖతో కలిసి ఈ కొత్త చొరవను ప్రారంభిస్తుంది.

**ఈసేవను పొందే విధానం:**
రైతు తన పట్టాదారు పాస్‌బుక్ నంబర్తో సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించాలి. మీ సేవ ఆపరేటర్ రైతు వివరాలను సేకరించి, సాగు విస్తీర్ణం మరియు పంట వివరాలను నమోదు చేస్తారు.
రైతు ఎంపిక చేసిన ఎరువుల డీలర్ వద్ద అవసరమైన యూరియా పరిమాణాన్ని బుక్ చేస్తారు.రైతు నమోదిత మొబైల్ నంబర్‌కు పంపిన ౫ఖను ధృవీకరించిన తర్వాత వెంటనే బుకింగ్ ఐడి జారీ చేయబడుతుంది.

**ముఖ్యమైన సూచనలు:**
మీ సేవ ద్వారా పొందిన బుకింగ్ ఐడి బుకింగ్ చేసిన తేదీని మినహాయించి 48 గంటలపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది.
బుకింగ్ గడువు ముగిసేలోపు రైతులు ఎంపిక చేసిన ఎరువుల డీలర్‌ను సంప్రదించి యూరియాను కొనుగోలు చేయాలి.
సబ్సిడీ యూరియా బుకింగ్‌ను అధికారిక ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేదా మీ సేవ కేంద్రాల ద్వారానే చేయాలని వ్యవసాయశాఖ సూచిస్తోంది. ఓటీపీ అందుకోవడానికి రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్ యాక్టివ్‌లో ఉండేలా చూసుకోవాలి. కేవలం పదిరూపాయల నామమాత్రపు సేవా రుసుముతో మీసేవ ద్వారా రైతులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.
ఏవైనా సందేహాలు లేదా సహాయం కోసం సమీప వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చు.ఈ సౌకర్యాన్ని రాష్ట్రంలోని రైతులందరూ వినియోగించుకొని, సబ్సిడీ యూరియాను అధికారిక బుకింగ్ విధానం ద్వారా పొందాలని వ్యవసాయశాఖ విజ్ఞప్తి చేస్తోంది.

**○ఇకపై మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ ప్రారంభం**
**○యాప్ లో బుకింగ్ చేసుకోలేనివారికి సులువైన మార్గం**

### ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ నుండి కలెక్టరేట్ వరకు ఉన్న

# 'స్ట్రామ్ వాటర్ డ్రైన్' పై స్లాబ్ నిర్మాణం

### అధికారులకు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆదేశాలు.,



**కరీంనగర్ అర్బన్, జూలై 9 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరంలోని ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ నుండి కలెక్టరేట్ వరకు ఉన్న ఓపెన్ స్ట్రామ్ వాటర్ డ్రైన్ ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ఇండ్ల మధ్యలో ఉన్న ఈ అతిపెద్ద ఓపెన్ డ్రైన్ వల్ల ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంతం అంతా వరద కాలువల వల్ల జలమయం అయ్యేదని ఆయన గుర్తుచేశారు. దీనిని నివారించడానికి సుమారు 22 సంవత్సరాల క్రితం ఈ స్ట్రామ్ వాటర్ డ్రైన్‌ను నిర్మించినట్లు తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఇళ్లలోకి నీళ్లు మురుగు రాకుండా, చుట్టుపక్కల ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ఈ కాలువ కాపాడుతూ వచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే, నిర్మాణం జరిగి 22 ఏళ్లు కావడంతో ఇది చాలా చోట్ల కూలిపోయి శిథిలావస్థకు చేరుకుందని వివరించారు. కరీంనగర్ నగరం నుండి వచ్చే వరద నీటిలో 20 శాతానికి పైగా నీళ్లు ఈ కాలువ గుండానే వెళ్తాయని ఆయన తెలిపారు. గతంలో ఈ కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయి ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. కరీంనగర్ నగరంలో ఉన్న నాలుగు మురికి కాల్వలలో ఇది ఒక ప్రధాన మురికి కాలువ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కాలువ పాడైపోయిన చోట పునర్నిర్మాణం చేయడంతో పాటు, అవసరమైన చోట రిటైనింగ్ వాల్స్ నిర్మించి, డ్రైనేజీ మొత్తం కవర్ అయ్యేలా పైభాగంలో స్లాబ్ వేయనున్నట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల కాలువ నుండి వచ్చే దుర్వాసన అరికట్టడమే కాకుండా, వర్షాకాలంలో ఎలాంటి ప్రాణాపాయం, ప్రమాదాలు జరగకుండా వరద నీటి ప్రవాహానికి ఇది అత్యంత కీలకమైనది కావడంతో, దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిర్మిస్తున్నట్లు సునీల్ రావు వెల్లడించారు.

ఈ నిర్మాణ పనులకు సంబంధించి తక్షణమే అంచనాలు రూపొందించి, పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. రాబోయే వర్షాకాలం నాటికి పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు గట్టు స్వామి, కాలిద్, కాలనీవాసులు ఆంజనేయులు, వామన్ రావు, శంకరయ్య, సత్యం, సురేందర్, లక్ష్మణమూర్తి, నారాయణ గౌడ్, కనకయ్య, మిగతా కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యకర్త సూరం కొమురయ్య మృతి చెందడం బాధాకరం

- సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి..
- ఎర్రజెండా కప్పి నివాళ్లర్పించిన సిపిఐ మండల నాయకులు..



**చిగురుమామిడి జులై 09(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త సూరం కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందడం సిపిఐ పార్టీకి,వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం రేకొండలో సిపిఐ నేతలతో కలిసి లక్ష్మారెడ్డి,సూరం కొమురయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సూరం కొమురయ్య భారత కమ్యూనిస్టు పార్టీ లో చేరినప్పటి నుండి తుది శ్వాస విడిచే వరకు పార్టీ పట్ల అంకిత భావంతో ఉన్నాడని,గ్రామంలో ఎవరెన్ని పార్టీలు మారినా ఆయన మాత్రం మారలేదని,వారి కుటుంబం అంతా సిపిఐ లో ఉన్నారని,ప్రజా సమస్యలపై సిపిఐ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని,పార్టీ బలోపేతం కోసం గ్రామంలో కృషి చేశాడని,మంచి కార్యకర్త కొమురయ్య మృతి చెందడం బాధాకరమని,ఆయన మృతి పట్ల సిపిఐ మండల సమితి తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ,వారి కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని లక్ష్మారెడ్డి చెప్పారు.సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,బోయిని వల్లభాయ్ పటేల్,తేరాల సత్యనారాయణ,ముద్రకొల రాజయ్య,నాయకులు తమ్మిశెట్టి రవీందర్,విలాసాగరం అంజయ్య, అయిలయ్య,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటను సందర్శించిన ఏలూరు జిల్లా ఉద్యాన ప్రధాన శాస్త్రవేత్త



**ముత్తారం,జులై 09 (జనంసాక్షి)** ఆయిల్ పామ్ సాగులో రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఏలూరు జిల్లా ప్రధాన శాస్త్రవేత్త గురువారం మండలంలోని ఆయిల్ పామ్ తోటను సందర్శించారు.ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతు తోటను శాస్త్రవేత్త డాక్టర్ కె. రామచంద్రుడు పరిశీలించారు.మొక్కల పెరుగుదల,ఎరువుల వాడకం, నీటి యాజమాన్యం,తెగుళ్ల నివారణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ఆయిల్ పామ్ అనేది దీర్ఘకాలిక పంట.సరైన సమయంలో ఎరువులు వేయడం, కలుపు నివారణ,డ్రిప్ ద్వారా నీరు అందించడం చాలా ముఖ్యం. వర్షాకాలంలో నీటి నిల్వ లేకుండా చూడాలి” అని సూచించారు.ఆయిల్ పామ్‌లో వచ్చే ఆకు మచ్చ తెగులు, గొంగళి పురుగు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు సలహా ఇచ్చారు. నాణ్యమైన విత్తనాలు, శాస్త్రీయ పద్ధతులతో దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, బీమా పథకాల గురించి వివరించారు. కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని సాగు చేస్తే మార్కెటింగ్ సమస్య ఉండదని చెప్పారు.రైతుల అనుమానాలు నివృత్తి కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను అడిగారు. ఎరువుల మోతాదులు,కత్తిరింపు, కోత సమయం వంటి అంశాలపై శాస్త్రవేత్త సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, తిరుమల అయిల్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ సి ఈ ఓ కేశు కళ్యాకర్, ఉద్యాన అధికారి జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి రాజశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్లు అజయ్,రంజిత్,, రైతులు బచ్చం రావు, లింగారావు, రాజేశ్వర్ రావు, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

శంకరపట్నం జూలై 9 జనంసాక్షి

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఈ నెల 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు మండల వైద్యశాఖ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల వైద్యాధికారులు మాట్లాడుతూ, 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలు, యువతకు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ద్వారా ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని, అందుకే ప్రతి అర్హత కలిగిన బాలబాలిక తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు మాత్ర వేయించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ సాయికృష్ణ, సూపరింటెండెంట్ రాఘవేందర్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంఈఓ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్వేత, హెల్త్ సూపర్వైజర్ సరోజినీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.





### బాలుర హాస్టల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శంకరపట్నం జూలై 9 జనంసాక్షి**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ వసతిగృహంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల కోసం 70 ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హాస్టల్ వెల్ఫేర్ అధికారి రవీందర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. వివరాలకు కేశవపట్నంలోని వసతిగృహాన్ని, 9963267800ను సంప్రదించాలని సూచించారు.

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**కరీంనగర్ టౌన్, జూలై 09, ( జనంసాక్షి)** పంతంగి హర్షిత? నందు గౌడ్ దంపతులు తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా వెదురుగట్ట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, పాలకుర్తి అనిల్ గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.

## జమ్మికుంట పట్టణంలో వివిధ కార్యక్రమాలకు హాజరైన కరీంనగర్ సిపి గౌస్ అలం..



**జమ్మికుంట, జులై 9 (జనం సాక్షి):** కరీంనగర్ సిపి గౌస్ ఆలం జమ్మికుంట పట్టణంలో వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. మొదటిగా జమ్మికుంట డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ మైదానంలో జమ్మికుంట పట్టణ యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.అదేవిధంగా సైదాబాద్ గ్రామంలో 11 సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం చేశారు.అలాగే కోరపల్లి గ్రామంలో 5 సీసీ కెమెరాలు ప్రారంభించారు. అనంతరం జమ్మికుంట పట్టణంలో గల సువర్ణ ఫంక్షన్ హాల్ నందు డ్రగ్స్, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ నిబంధన గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# సర్పంచులు ఆదర్శంగా ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యం

◆మూడు సంవత్సరాల ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించాలి ◆ జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) భుజంగ రావ్






**బోధన్, జూలై 9 ( జనంసాక్షి ) :**
సర్పంచులు ఆదర్శంగా ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని అయితే మూడు సంవత్సరాల ప్రణాళికను సర్పంచులు, కార్యదర్శులు సమిష్టిగా చర్చించి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) భుజంగ రావ్ స్పష్టం చేశారు. గురువారం బోధన పట్టణం లయన్స్ కంటి ఆసుపత్రి సమావేశం హాలులో బోధన్ డివిజన్ స్థాయి పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు) వి భుజంగ రావ్ మాట్లాడుతూ, సర్పంచులు తమ గ్రామాలలోని ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు ముందుగా తాము ఆదర్శంగా పనులు చేసి ఇతరులకు చాటాలన్నారు. మరి ముఖ్యంగా పారిశుద్ధ్య విషయంలో ప్రత్యేక దృష్టి సారించి తమ ఇంటి నుండే చెత్తను పంచాయతీ ట్రాక్టర్ కు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ముగుస్తున్నందున రానున్న 16వ ఆర్థక సంఘం నిధులను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలను సర్పంచ్ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నూతన నూతనంగా ప్రవేశపెట్టిన విబి జి జిరామ్ ద్వారా అందే ప్రయోజనాలను తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫామ్ పాండ్స్ నిర్మాణాలు వంటి వాటిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో సాయాగౌడ్, డిఆర్డిఓ పీడీ సాయన్న, బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు, బోధన్ ఎంపీడీవో కిషోర్, ఎంపీఓ యెల్ల వేణు, డిఎల్పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో నిర్వహించే మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయాలి

◆నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

◆సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్ పిలుపు



**చిగురుమామిడి జులై 09(జనంసాక్షి):**
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ లో ఈ నెల 10న శుక్రవారం నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని చిగురుమామిడి సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్ కోరారు.గురువారం రాజకుమార్ మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్,కరీంనగర్, సిద్దిపేట పట్టణాలలోని ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే నియోజకవర్గంలో జాబ్ మేళను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు రాజు గౌడ్ చెప్పారు.హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళాను నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు,కార్మిక ఉపాధి శిక్షణ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి మార్క రాజు ధన్యవాదాలు తెలిపారు.

## నిజాం షుగర్స్ రక్షణ కమిటి కన్వీనర్ ఉప్పునూతల రాఘవులుకు ఘన నివాళులు



**బోధన్, జూలై 9 ( జనంసాక్షి ) :**
నిజాం షుగర్స్ రక్షణ కమిటీ కన్వీనర్ ఉప్పునూతల రాఘవులు 8వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూల దండ వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గడ్డం గంగులు అధ్యక్షత వహించారు. నివాళి కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు, ఎన్డీఎస్ఎల్ కార్మిక నాయకులు మాట్లాడుతూ, రాఘవులు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వరంగంలోనే నడపాలని డిమాండ్ చేస్తూ బోధన్ కేంద్రంగా అనేక ఉద్యమాలు నడపారన్నారు. కేసులు, నిర్బంధాన్ని ఎదుర్కొని 2015 నుండి 2019 వరకు బోధన్ కేంద్రంగా వివిధ రూపాల్లో ఆందోళనలు, ధర్నాలు, దీక్షలు నిర్వహించారని అన్నారు. అయిన ప్రభుత్వాలు నిజాం షుగర్ ఫ్యాక్టరీ విషయంలో బోధన్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫ్యాక్టరీ విషయంలో కాలయాపన చేసి మోసం చేసిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడ అదే ధారిలో నడుస్తుందని ఆరోపించారు. బోధన్ ప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీ మూత కారణంగా కార్మికులు రోడ్డున పడ్డారని జీతాలు లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోధన్ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఎటువంటి పరిశ్రమలు ఈ ప్రాంతంలో లేకపోవడం నాయకులు కూడా పరిశ్రమల ఏర్పాటుకు ఎటువంటి కృషి చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా నిజాంషుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించి ప్రభుత్వ రంగంలోనే ఫ్యాక్టరీని నడపాలని, పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతన బకాయిలను తక్షణం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు శంకర్ గౌడ్, వరదయ్య, ఏశాల గంగాధర్, దాల్ మల్క పోశెట్టీ, ఫ్యాక్టరీ కార్మిక నాయకులు ఉపేందర్, శ్రీనివాస్ లతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు, సంజయ్, మోసిన్, గైని రాములు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గృహిణి ఆత్మహత్య..



**గోదావరిఖని, జనంసాక్షి :**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పవర్ హౌస్ కాలనీకి చెందిన పిల్లలమర్రి రాజేశ్వరి అలియాస్ రేవతి గత మూడు సంవత్సరాలుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నది.ఆమె సింగరేణి ఏరియా ఆసుపత్రి, హైదరాబాద్ ఎర్రగడ్డ ఆసుపత్రి లో చికిత్స తీసుకున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితి మెరుగు పడలేదు.జీవితంపై విరక్తి చెంది బుధవారం రాత్రి సమయంలో మృతురాలు ఆమె భర్త, తొమ్మిది సంవత్సరాల వయసు ఉన్న కూతురు పడుకున్న అనంతరం ఇంటి రేకుల షెడ్డు కున్న ఇనుప రాడుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. గురువారం తెల్లవారుజామున నిద్రలో నుంచి మేల్కొన్న కూతురు మృతురాలని గమనించి వెంటనే మృతురాలి భర్తను లేపగా అతను చూసి తన భార్య ఆత్మహత్య చేసుకున్నదని గమనించాడు. వెంటనే కొనప్రాణాలు ఏమైనా ఉన్నాయని అనుమానంతో ఆమెని ఉరి నుంచి తప్పించాడు. వారి మేనల్లుడు భరత్ కు ఫోన్ చేశాడు. ఇద్దరు సోదరీమణులు వచ్చిన వెంటనే మృతురాలని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించారు. రాజేశ్వరి మరణించినట్లుగా నిర్ధారించినారు.మృతురాలి భర్త సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై అనూష తెలిపారు. కాగా ఓసిపి-3లో హెడ్ ఓవర్ మ్యాన్ గా పనిచేస్తున్నట్లు ఎస్సై అనూష తెలిపారు.

## గడి పాఠశాలలో విద్యార్థులకు హెల్త్ క్యాంప్



**కథలాపూర్ జూలై 9 ( జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ఎస్పీ క్యాంప్, గడి, కల్లూరు రోడ్ గురువారం (09-07-2026) విద్యార్థులకు ప్రభుత్వ వైద్యులచే హెల్త్ క్యాంప్ నిర్వహించి సమగ్ర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. ఆరోగ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పరిశుభ్రత, పోషకాహారం, వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేకంగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు, డాక్టర్ సాజియా, ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్, ధనలక్ష్మి, సుమలత, భవాని, రాజ్ కుమార్, శ్రీనివాస్, ఏ యన్ యం లు శిరీష,విజయ లక్ష్మి,ఆశ వర్కర్ అన్నపూర్ణ,జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శ

**కథలాపూర్ జూలై 9(జనంసాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన తీపి రెడ్డి చిన్నారెడ్డి కి ఇటీవల రోడ్డు ప్రమాదం జరుగగా హైదరాబాద్ లో చికిత్య పొందుతున్న విషయం తెలిసి వారి ఆరోగ్య పరిస్థితి సమాచారం అడిగి తెలుసుకుని పరామర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి.

## ఘనంగా పదో వార్షికోత్సవం

**- కాట్నపల్లిలో హోమం నిర్వహిస్తున్న పూజారి ఈశ్వర్**

**సుల్తానాబాద్,జూలై 09(జనంసాక్షి) :**
మండలం లోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ రామేశ్వరాలయంలో పదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.గురువారం గణపతి పూజ పుణ్యాహవాచనం,నవగ్రహ పూజ,పూర్ణాహుతి,హోమం బలిహరణం చేసి హాజరైన భక్తులందరికీ తీర్థప్రసాదాలను పంచామృతాలను పూజారులు ఈశ్వర ప్రసాద్, సత్యనారాయణ పంపిణీ చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామేశ్వరాలయం ఆలయ కమిటీ చైర్మన్ అడ్డగుంట రాజేందర్- కవిత, తాళ్లపల్లి శ్రీలత, రైస్ మిల్లర్ అసోసియేషన్ మాజీ మండల అధ్యక్షులు చీటి కేశవ రావు,ధన్నమనేని ఆనందరావు,పాలకవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి,మాజీ చైర్మన్ లు ఉమ్మెంతల భాస్కర్ రెడ్డి,ఎం తిరుపతి రెడ్డి, కొల్లూరి శంకరయ్య,ఉప సర్పంచ్ దాసరి రాయమల్లు,కనపర్తి సాగర్ రావు,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,వెంకట్రావు,సతీష్ రావు,శ్రీనివాస్ రెడ్డి,చంద్రయ్య, ఎల్లయ్య,తిరుపతిరావు,శ్రీరాములు,సహా పలువురు పాల్గొన్నారు.

# జాతీయ పునర్నిర్మాణం ఏబీవీపీ లక్ష్యం

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అభిలాష్




**హుజురాబాద్, జూలై 9 (జనం సాక్షి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుజురాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో జూలై 9 జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా నగరంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అభిలాష్ మాట్లాడుతూ... దేశ నిర్మాణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకుందని 5 మంది విద్యార్థులతో ప్రారంభమై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అటాక్ నుంచి కటక్ వరకు 78 లక్షల విద్యార్థుల సభ్యత్వం తో ప్రపంచము లోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ ఎదిగిందన్నారు. నేడు దేశానికి విధానాలుగా మారాయి అని, కాశ్మీర్ ఆర్టికల్ 360 రద్దు కై నినదించి ఉద్యమించి విజయం సాధించిన ఘనత ఎబివిపి దని, అక్రమ వలసదారుల ఏరివేతకు సేవ్ అస్సాం టుడే సేవ్ ఇండియా టుమారో అని అక్రమ వలసదారుల వల్ల ఏర్పడే జాతీయ భద్రత విషయంలో ఎబివిపి చేసిన ఉద్యమాలు నేడు ఈశాన్య రాష్ట్రాలు భారత్ తో బలంగా నిలుచుటకు ఆధారం అయిందని, తెలంగాణ, బెంగాల్, కేరళ మరియు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వామపక్ష విదేశీ కుట్రలను, నరహంతక నక్సలైట్ల తూటాలకు ఎదురించి, జాతీయ వాదాన్ని పెంపొందించటానికి భారత్ మాతాకి జై అంటూ అనేక మంది ఎబివిపి కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారని, అటువంటి మహా వీరులు పుట్టిన గడ్డ తెలంగాణ. జాతీయ వాదాన్ని దేశభక్తిని విద్యార్థులను తెలియచేయడంలో ఎబివిపి కార్యకర్తలు నిరంతరం పనిచేస్తూ వస్తున్నారు. నేడు ఇక్కడ కాగడా జండా పట్టుకొని భారత్ మాతాకి జై అని నినదిస్తున్న ఈ వేలాదిగా విచ్చేసిన విద్యార్థుల సంఖ్య వారి ఉచ్చాహం సాక్ష్యం అని వామపక్ష వాదుల వ్యక్తి నిర్మాల సిద్ధతం నేడు భారత పటంలో శాశ్వతంగా నిర్మూలింపబడిందని, జాతీయవాద వ్యక్తి నిర్మాణ సిద్ధాంతం పల్లె పల్లెలో ప్రతి ఇంటిలో విస్తరించిందని అన్నారు, భారత దేశంను ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలుపుటకు ఎబివిపి 78 సంవత్సరాలుగా చేస్తున్న ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర సంయుక్త కార్యదర్శి సాయి చరణ్, అజయ్ నగర ఉపాధ్యక్షులు రాజు, ఆదిత్య , మనీ ప్రీతం, రామ్ చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నెరవేరుతున్న పేదోడి సొంతింటి కళ

**అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం..**

**ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..**

**చిగురుమామిడి జులై09 (జనంసాక్షి):** తెలంగాణలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గట్టు లావణ్య రాజు గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తుందని,సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం 5లక్షల ఆర్థిక సహాయాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పేద కుటుంబానికి డబల్ బెడ్ రూములు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులకు ఇంటి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,జిల్లా కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి, ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్,బొమ్మగాని వెంకటేశం గౌడ్,గట్టు ప్రశాంత్,దోమ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ డిప్యూటీ ఈవోగా ప్రతాప నవీన్



**వేములవాడ, జులై 9 (జనంసాక్షి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గతంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏఈఓ)గా విధులు నిర్వహించిన ప్రతాప్ నవీన్, అనంతరం బదిలీపై యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి వెళ్లి అక్కడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈఓ)గా పదోన్నతి పొంది సేవలందించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు తిరిగి తమ మాతృ సంస్థ అయిన రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి బదిలీ కాగా, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆయన గురువారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టే ముందు ప్రతాప నవీన్ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదం, స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం డిప్యూటీ ఈవో కార్యాలయ చాంబర్‌లో ఆలయ ఉద్యోగుల సంఘం తరపున ప్రతాప నవీన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘ నాయకులు, ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**– ఎస్ఐ ఆర్ కేంద్రాలను సందర్శించిన అంతటి పుష్పలత**

**సుల్తానాబాద్,జూలై 09(జనంసాక్షి) :** ఓటు హక్కు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత సూచించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 2,3,4,5,8,10,12, 15 వార్డులో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సందర్శించి పలు సూచనలు చేశారు. మున్సిపల్ లో ఉన్నటువంటి, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని తప్పుడు ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సర్వేలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా గడువులోగా పూర్తి చేయాలని బి ఎల్ ఓ లకు సూచించారు.

**వేములవాడ బార్ అసోసియేషన్‌కు**

# రూ. 5 లక్షల ప్రొసీడింగ్స్ అందజేత



**వేములవాడ, జులై 9 ( జనంసాక్షి):** వేములవాడ బార్ అసోసియేషన్ బార్ హాల్ నిర్మాణం కోసం మంజూరైన రూ. 5 లక్షల ప్రొసీడింగ్స్ కాపీని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిట్టల మనోహర్‌కు అందజేశారు. బార్ హాల్ పూర్తి స్థాయి నిర్మాణానికి మరో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అవసరమని బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా విప్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆది శ్రీనివాస్ వెంటనే అదనంగా మరో రూ. 5 లక్షలు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల సంక్షేమానికి, బార్ అసోసియేషన్ బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ తక్షణ స్పందనపై బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల రుణాలను పెండింగ్‌లో ఉంచొద్దు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

- గ్రామ స్థాయిలో ఆర్థిక అక్షరాస్యత శిబిరాలు విస్తృతంగా నిర్వహించాలి
- డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశంలో బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



పెద్దపల్లి,జూలై 09(జనంసాక్షి) : ప్రభుత్వ ప్రాయోజిత పథకాల రుణ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా అర్హులైన వారికి వెంటనే రుణాలు మంజూరు చేసి యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని, తిరస్కరించాల్సి వస్తే సరైన కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ పథకాల రుణాలు, వ్యవసాయ, ఎంఎస్ఎంఈ, పీఎం స్వనిధి రుణాల పంపిణీ, సామాజిక భద్రత పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల కింద వచ్చే రుణ దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేసి యూనిట్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, తిరస్కరించే దరఖాస్తులకు సరైన కారణాలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించిన రుణాల మంజూరుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రుణాల మంజూరుకు అవసరమైన పత్రాల చెక్‌లిస్ట్‌ను సంబంధిత అధికారులు సిద్ధం చేసి దరఖాస్తుదారులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని, అవసరమైన పత్రాలతోనే దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ పంట రుణాల లక్ష్యంలో ఇప్పటివరకు 77 శాతం మాత్రమే సాధించామని, 91,002 మంది రైతులకు రూ. 1,488 కోట్ల పంట రుణాలు అందించినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో లక్ష్య సాధన 65.9 శాతం మాత్రమే ఉండటం సంతృప్తికరంగా లేదని పేర్కొంటూ, అన్ని బ్యాంకులు ఈ రంగంలో రుణాల పంపిణీని పెంచాలని ఆదేశించారు.

పీఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులకు రుణాల పంపిణీని మరింత పెంచాలని కలెక్టర్ అన్నారు. మొదటి, రెండో విడత రుణాలను సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు మూడో విడత రుణాలు అందేలా బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి సామాజిక భద్రత పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అత్యధిక బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహిస్తున్న యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా అన్ని బ్యాంకులు తమ అర్హులైన ప్రతి ఖాతాదారుడికి ఈ బీమా పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో మరింత పెంపొందించేందుకు గ్రామస్థాయిలో విస్తృతంగా ఆర్థిక అక్షరాస్యత శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 53 శిబిరాలు, రామగుండం, పెద్దపల్లి, మంథని పట్టణ ప్రాంతాల్లో 342 శిబిరాలు నిర్వహించినట్లు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాలను మరింత విస్తరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, నాబార్డ్ ఆర్బీఐ, ప్రతినిధులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయ అధికారులు,జిల్లా స్థాయి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ

# సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



- **ఇందిరమ్మ గృహాల అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి**
- **ఎంపీడీవోలు సమన్వయంతో పారదర్శకంగా గృహాల ధృవీకరణ పూర్తి చేయాలి**

**పెద్దపల్లి,జూలై 09(జనంసాక్షి) :** గ్రామాల సమగ్రాభివృద్ధికి గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని,చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,మంజూరైన నిధులతో పూర్తయిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి, పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు.ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని,గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని,ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల పని దినాలు కల్పించాలని,తద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కాలానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ను రూపొందించుకోవాలని, ఇది కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.ఇందిరమ్మ కమిటీ ప్రతిపాదించిన గృహాల అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) సమన్వయ బాధ్యతలు చేపట్టి,తమ పరిధిలోని గెజిటెడ్ అధికారులకు గృహాల ధృవీకరణ బాధ్యతలను కేటాయించాలని, ధృవీ కరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ నరేందర్,జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్, జూలై 09(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన అండర్-17 బాల, బాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్), సుల్తానాబాద్ విద్యార్థులు డి ప్రియదర్శిని, వై సమన్విత,బి మణికంఠ మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా తరపున పాల్గొననున్నట్లు కోచ్ బొల్లి సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, సతీష్, జ్యోతి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఎస్ ఐ ఆర్ త్వరితగతిన పారదర్శకంగా వేగవంతం చేయాలి

**- గడువు లోపు పూర్తి చేసి ఇవ్వాలి**

**- ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ తహసిల్దార్ బసీరుద్దీన్**



**సుల్తానాబాద్,జూలై 09(జనంసాక్షి) :** ఎస్ ఐ ఆర్ ప్రక్రియను త్వరితగతిన వేగవంతం చేసి గడువు లోపు పూర్తి చేసి అందించాలని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, తహసిల్దార్ బషీరుద్దీన్ స్పష్టం చేశారు. గురువారం మున్సిపల్ పట్టణంలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు,3.4,5,6,8.15 వార్డులలో ఎస్ ఐ ఆర్,కార్యక్రమంలో భాగంగా ఓటర్ జాబితా సర్వే ప్రక్రియను మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు కృష్ణ సుల్తానాబాద్ ఎమ్మార్వో ఎండి బసిరుద్దీన్ తో కలిసి వైశ్య భవన్, పద్మనాయక కల్యాణ మండపం,దుబ్బలపల్లి స్కూలు,ఎస్సీ కాలనీ,ప్రైమరీ స్కూల్లో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్,కార్యక్రమాన్ని సందర్శించి,పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని తప్పుడు ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించాలని, సర్వేలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా,పారదర్శకంగా గడువులోగా పూర్తి చేయాలని బి ఎల్ ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, అంగన్వాడి టీచర్ సరోజన, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శం రైతు.. 20 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు

**- రైతు రాజేశ్వరరావుకు అభినందనల వెల్లువ**



**సుల్తానాబాద్,జూలై 09 (జనంసాక్షి) :** మండలం లోని కుదురుపాక అనుబంధ గ్రామం వాగోడ్డుపల్లికి చెందిన దేవరనేని రాజేశ్వరరావు తన ఇరవై ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాలలోకి వెళితే, కొదురుపాక అనుబంధ గ్రామం వాగుడ్డుపల్లి లో దేవరనేని రాజేశ్వర్ రావు వ్యవసాయ భూమి లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో లో మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా గురువారం,తన 20 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఆయిల్ పామ్ రీసర్చ్ ఆంధ్రప్రదేశ్ లోని పెద్దవేగి ఏలూరుకు చెందిన,ఆ సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాంచంద్రుడు హాజరై రైతులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆయిల్ పామ్ ఒక దీర్ఘకలికా పంట అని,నాటిన మొదటి మూడవ సంవత్సరాలనుండి పంట చేతికి వస్తుందని సరైన నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం పాటించినట్లయితే రైతులకు ఘననీయమైన దిగుబడులు వస్తాయని తెలిపారు. నీటి వసతి వున్న రైతులు ఆయిల్ పామ్ వైపు ముందుకు రావాలని చూచించారు.ఈ కార్యక్రమంలో చిన్నకల్వల ఫాక్స్ చైర్మన్ దేవరనేని మోహన్ రావు ,జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్,తిరుమల ఆయిల్ పామ్ సీఈఓ కేషు కల్యాంకర్, ప్రజాప్రతినిధులు,ఉద్యాన అధికారులు సుంకే మహేష్,ఉద్యాన విస్తరణ అధికారులు,మహేష్,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ రైతులు రాజేశ్వర్ రావు,సంపత్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవం

**- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు - ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు**

**- మహా అన్నదానం నిర్వహణ**



సుల్తానాబాద్,జూలై 09 (జనంసాక్షి) : పట్టణంలోని స్వప్న కాలనీలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సుప్రభాత శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవం మహోత్సవాలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .ఉదయం నుంచి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి సాయిబాబా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా గణపతి పూజ,పుణ్యాహవాచనం,విశేష అభిషేకం, పంచామృతా భిషేకం,అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక అర్చనలు,హోమాలు,మంగళహారతులు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా,మహామంగళహారతి తర్వాత భక్తులందరికీ మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్నాయక్ దామోదర్ రావు, కాంగ్రెస్ నాయకులు అమీరిశెట్టి తిరుపతి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు.వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు మాటేటి కృష్ణప్రియ-సంజీవ్, ఎడవెల్లి భారతి-రాంరెడ్డి, మాడూరి అరుణ-ప్రసాద్, చకిలం రమాదేవి-సత్యనారాయణ, జూలూరి సునీతారాణి-అశోక్, వెంగళదాస్ రజని-శ్రీధర్,యెల్లెంకి విజయ-వైకుంఠం,ముస్త్యాల లావణ్య--నాగేశ్వర్, కట్ల శారద-సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేదపండితులు బ్రహ్మశ్రీ ఉప్పరమల్యాల లక్షణశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా, కార్యక్రమ నిర్వహణను బ్రహ్మశ్రీ గూడ రమేష్ శర్మ చేపట్టారు.

## ప్రీ-ప్రైమరి తరగతుల ప్రారంభోత్సవం

ఎల్లారెడ్డిపేట, జూలై 09, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రీ-ప్రైమరి తరగతులను గ్రామ సర్పంచ్ సోమారపు శరవింద్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ప్రీ-ప్రైమరి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తరగతులను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం అందరు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రపు విషాక్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావికాడి రామచంద్రం, గ్రామకార్యదర్శి లలిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, పాలవకర్గ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, అరుణ, మౌలానా, సతీష్, విమల, సుస్మిత, స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.